తెలుగు అనువాదం కేవలం అభ్యర్థుల సౌలభ్యం కోసం, అవగాహన కోసం మాత్రమే. ఇంగ్లీషు ప్రతిలోని సమాచారమే అధికారిక సమాచారం కాబట్టి ఇంగ్లీషు ప్రతిని కూడా చదవాలి.

చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 208/R & T/Rect.1/2016

తేదీ : 06.03.2017

## పత్రికా ప్రకటన

పోలీసు విభాగంలో యస్‌సిటి సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సివిల్) (పురుషులు, స్త్రీలు) 355 పోస్టులు, రిజర్వు సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఏ.ఆర్) (పురుషులు, స్త్రీలు) 113పోస్టులకు, రిజర్వు సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్.ఏ.ఆర్. సిపిఎల్) (పురుషులు) 09 పోస్టులు, రిజర్వు సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఏ.పి.యస్.పి) (పురుషులు) 209 పోస్టులు, ప్రిజన్స్ అండ్ కరక్షనల్ సర్వీసెస్ డిపార్టుమెంటులో డిప్యూటీ జైలరు (పురుషులు) 16 పోస్టులు, అసిస్టెంట్ మాట్రన్ (స్త్రీలు) 5 పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం స్త్రీ పురుష అభ్యర్థుల నుంచి నోటిఫికేషన్ Rc. No. 208/R & T/Rect.1/2016 తేదీ 17.09.2016న జారీ చేయడం జరిగింది.

2. పై పోస్టులకు ఫైనల్ రాతపరీక్ష 18.02.2017, 19.02.2017 తేదీలలో జరిగింది. అభ్యర్థులు ఫైనల్ రాతపరీక్ష ఫలితాలను వెబ్‌సైటు recruitment.appolice.gov.in లేదా www.appolice.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

3. పేపరు 3, పేపరు 4లకు ప్రిలిమినరీ కీ 20.02.2017 తేదీన ఇవ్వడం జరిగింది. ఈ రెండు పేపర్లు అంటే పేపరు 3, పేపరు 4లకు సంబంధించిన ప్రిలిమినరీ కీ విషయంలో అభ్యర్థుల అభ్యంతరాలను సబ్జెక్ట్ నిపుణులు పరిశీలించారు. పేపరు 3, పేపరు 4లలోని ప్రతి సీరిస్‌లో అభ్యంతరాలకు సంబంధించి క్రింది కరక్షన్లు చేశారు.

**పేపర్ 3 కరక్షన్లు:**

| Series | Question No. | Preliminary Answer Key | Final Answer Key |
|---|---|---|---|
| Series-A | 15 | 2 | 1 or 2 or 3 or 4 |
| Series-A | 17 | 3 | 4 |
| Series-A | 29 | 1 | 2 |
| Series-A | 48 | 1 | 1 or 2 or 3 or 4 |
| Series-A | 98 | 3 | 1 or 2 or 3 or 4 |
| Series-A | 138 | 3 | 2 or 3 |
| Series-A | 143 | 3 | 4 |
| Series-A | 194 | 3 | 1 or 2 or 3 or 4 |
| Series-B | 3 | 1 | 1 or 2 or 3 or 4 |
| Series-B | 35 | 2 | 1 or 2 or 3 or 4 |
| Series-B | 37 | 3 | 4 |
| Series-B | 49 | 1 | 2 |
| Series-B | 70 | 3 | 1 or 2 or 3 or 4 |
| Series-B | 121 | 3 | 4 |
| Series-B | 154 | 3 | 2 or 3 |
| Series-B | 172 | 3 | 1 or 2 or 3 or 4 |
| Series-C | 10 | 1 | 1 or 2 or 3 or 4 |
| Series-C | 42 | 2 | 1 or 2 or 3 or 4 |
| Series-C | 44 | 3 | 4 |
| Series-C | 56 | 1 | 2 |
| Series-C | 85 | 3 | 1 or 2 or 3 or 4 |
| Series-C | 148 | 3 | 2 or 3 |
| Series-C | 153 | 3 | 4 |
| Series-C | 167 | 3 | 1 or 2 or 3 or 4 |
| Series-D | 2 | 1 | 2 |
| Series-D | 21 | 1 | 1 or 2 or 3 or 4 |
| Series-D | 53 | 2 | 1 or 2 or 3 or 4 |
| Series-D | 55 | 3 | 4 |
| Series-D | 78 | 3 | 1 or 2 or 3 or 4 |
| Series-D | 125 | 3 | 2 or 3 |
| Series-D | 130 | 3 | 4 |
| Series-D | 162 | 3 | 1 or 2 or 3 or 4 |

**పేపర్ కరక్షన్లు:**

| Series | Question No. | Preliminary Answer Key | Final Answer Key |
|---|---|---|---|
| Series-A | 95 | 4 | 1 |
| Series-A | 121 | 2 | 1 |
| Series-A | 150 | 4 | 2 or 4 |
| Series-B | 106 | 4 | 2 or 4 |
| Series-B | 111 | 4 | 1 |
| Series-B | 137 | 2 | 1 |
| Series-C | 112 | 4 | 2 or 4 |
| Series-C | 117 | 4 | 1 |
| Series-C | 143 | 2 | 1 |
| Series-D | 94 | 2 | 1 |
| Series-D | 123 | 4 | 2 or 4 |
| Series-D | 128 | 4 | 1 |

4. పేపరు 3, పేపరు 4 పరీక్షలకు సంబంధించి స్కాను చేయబడిన ఓఎంఆర్ షీట్లు 07.03.2017వ తేదీ నుంచి వెబ్ సైట్ recruitment.appolice.gov.in" లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు ఈ నాలుగు పేపర్లు అంటే పేపర్ 1 (ఇంగ్లీషు వ్యాసరూప ప్రశ్నలు), పేపర్ 2 (తెలుగు వ్యాసరూప ప్రశ్నలు), పేపర్ 3 (ఆబ్జెక్టివ్), పేపర్ 4 (ఆబ్జెక్టివ్) లకు సంబంధించి వెరిఫికేషన్ చేయించుకునే సదుపాయం ఉంది. వెయ్యి రూపాయల ఫీజు ఏపి ఆన్‌లైన్ సెంటరులో చెల్లించి పేపరు వెరిఫికేషను కోసం వెబ్ సైటులో దరఖాస్తు చేయవచ్చు. ఈ సదుపాయం 07.03.2017వ తేదీ నుంచి 09.03.2017 సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది. వెరిఫికేషన్ ఫలితాలను అభ్యర్థికి ఎస్సెమ్మెస్ ద్వారా లేదా ఈ మెయిలు ద్వారా తెలియజేయడం జరుగుతుంది. మార్కులు పెరిగినట్లయితే అభ్యర్థి చెల్లించిన ఫీజును ఆంధ్రప్రదేశ్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు వాపసు ఇస్తుంది.

5. వ్యాసరూప ప్రశ్నలు (డిస్క్రిప్టివ్) ఉన్న పేపర్లకు సంబంధించి పోలీసు రిక్రూట్‌మెంటు బోర్డు పేపర్ల ఇవాల్యుయేషన్‌కు అనుసరించిన పద్ధతి ఇది:

1. ప్రతి ఆన్సర్ షీటు ఇద్దరు ఇండిపెండెంట్ ఎగ్జామినర్లతో దిద్దించడం జరిగింది.

2ఇద్దరు ఎగ్జామినర్లు దిద్దిన పేపర్లలో మార్కుల తేడా 10 శాతం కన్నా తక్కువ ఉంటే ఆ ఇద్దరు ఎగ్జామినర్లు ఇచ్చిన మార్కుల సగటు మార్కులు అభ్యర్థికి లభించిన మార్కులుగా ఇవ్వడం జరిగింది.

3. ఇద్దరు ఎగ్జామినర్లు దిద్దిన తర్వాత వారిద్దరు ఇచ్చిన మార్కుల్లో తేడా 10 శాతం కన్నా ఎక్కువ ఉంటే మూడో ఇండిపెండెంట్ ఎగ్జామినర్‌తో పేపరు దిద్దించడం జరిగింది. ఈ ముగ్గురు ఇచ్చిన మార్కులలో ఎక్కువ మార్కులు ఇచ్చిన ఇద్దరు ఎగ్జామినర్ల సగటు మార్కులను ఫైనల్ మార్కులుగా ఇవ్వడం జరిగింది.

ఎ. వ్యాసరూప ప్రశ్నలు (డిస్క్రిప్టివ్) ఉన్న పేపర్లను వెరిఫికేషన్ చేయించాలనుకునే అభ్యర్థులు అంటే పేపర్ 1, పేపర్ 2 వెరిఫికేషన్ చేయించుకునే అభ్యర్థులు గమనించవలసిన విషయమేమంటే, వారికి లభించిన మార్కుల రీ టోటలింగ్ చేయడం జరుగుతుంది. ఇద్దరు లేక ముగ్గురు ఎగ్జామినర్లు ఇచ్చిన మార్కుల సగటును మరోసారి చెక్ చేయడం జరుగుతుంది. సరికొత్తగా పేపర్లను మళ్ళీ దిద్దించడం జరగదు. అప్పటికే రెండు లేక మూడు సార్లు పేపర్ల ఇవాల్యుయేషన్ అయ్యిందని గమనించాలి. అభ్యర్థికి అన్ని ఇవాల్యుయేషన్లలో ప్రశ్నలకు లభించిన మార్కుల వివరాలు ఈ మెయిల్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

బి. ఆబ్జెక్టివ్ పేపర్లు అంటే పేపర్ 3, పేపర్ 4ల్లో వెరిఫికేషన్ కోసం ధరఖాస్తు చేసే అభ్యర్థులు గమనించవలసిన విషయమేమంటే, ఓఎంఆర్ షీట్లను మరలా స్కాన్ చేయడం జరుగుతుంది. ఆన్సర్ కీ ప్రకారం లభించిన మార్కులను చెక్ చేయడం జరుగుతుంది. అభ్యర్థులు స్కాన్ చేయబడిన ఓఎంఆర్ షీట్లను డౌన్‌లోడ్ చేసుకుని తమకు లభించిన మార్కులను పరిశీలించుకోవాలి. వెరిఫికేషన్‌కు కారణాలను పేర్కొనాలి. అప్పుడే అభ్యంతరాలను పరిశీలించడం సాధ్యపడుతుంది. ఈ దశలో ఆన్సర్ కీలో మార్పులు ఉండవు. ఆన్సర్ కీ ఫైనల్ చేయబడింది.

6. వెరిఫికేషనుకు ధరఖాస్తు చేసే ప్రక్రియ క్రింద వివరించబడింది.

9. పేపర్ 1, పేపర్ 2, పేపర్ 3, పేపర్ 4 లలో వెరిఫికేషన్ చేయించాలని భావించే అభ్యర్థులు ప్రతి పేపరుకు ప్రత్యేకంగా వెయ్యిరుపాయాలు (రు.1000/-) రుసుము ఏదన్నా ఏ.పి.ఆన్‌లైన్ కేంద్రం నుంచి (మీ సేవ నుంచి కాదు) చెల్లించి వెబ్‌సైటు recruitment.appolice.gov.inలో 08.03.2017 నుంచి 10.03.2017 సాయంత్రం 5.గం. వరకు క్రింది ఫార్మాటులో సబ్మిట్ చేయాలి.

| హాల్ టిక్కట్ నెం. | అభ్యర్థి పేరు | తండ్రి పేరు | పేపర్ 1, 2, 3 లేదా 4 | రిమార్కులు (పొరబాటు ఎక్కడ జరిగిందో రాయాలి) |
|---|---|---|---|---|
| | | | | |

7. ప్రతి పేపరుకు అభ్యర్థులు ప్రత్యేకంగా వెరిఫికేషన్ కోరుతూ ధరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. రెండు లేదా అంతకన్నా ఎక్కువ పేపర్లను కలిపి ఒకే పేమెంటుతో వెరిఫికేషన్ రిక్వస్టు పంపడానికి వీలులేదు. అలా కలిపి పంపినట్లయితే మొదటి రిక్వస్టును మాత్రమే పరిగణనలోకి తీసుకుని మిగిలిన వాటిని తిరస్కరించడం జరుగుతుంది.

8. ఫీజుతో పాటు వచ్చిన సక్రమమైన ప్రతి ధరఖాస్తును పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయంలో కమిటీ నిర్ణయమే తుది నిర్ణయం. చివరి తేదీ తర్వాత మరెలాంటి ఉత్తరప్రత్యుత్తరాలు, పేరులేని లేదా అసంపూర్ణమైన అభ్యర్థనలు స్వీకరించబడవు.

9. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత మెరిట్ లిస్టు, సెలెక్షన్ లిస్టు వెబ్‌సైటులో 15.03.2017 తేదీన ఉంచడం జరుగుతుంది.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్